RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్
సంపుటి : 3, సంచిక : 237

మంగళవారం
ఆగస్టు 19, 2025

పేజీలు : 4
వెల : రూ.3-00



ప్రాణాలు కాపాడటం సంతృప్తినిచ్చింది

2లో..






- కమిషనర్ గారు మీ పైనే మా నమ్మకం
- రాష్ట్ర రెండో రాజధాని గిట్లనా ఉండేది?
- వాన దంచికొడితే నగరం అతలాకుతలమే..
- చారిత్రక ఓరుగల్లు దుస్థితికి కారణమెవరు?
- క్షేత్రస్థాయిలో పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే సిటీ సేఫ్
- ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా ముందుకెళ్లండి మేడం..
- మీరు భయపడొద్దు..మీ తరఫున మేముంటాం అంటూ జనం భరోసా

# ఓరుగల్లు భవిష్యత్ మీ చేతిలో..

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

చారిత్రక నేపథ్యం కలిగిన ఓరుగల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీటమునిగిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో నగర పరిస్థితులపై 'షరా మామూలే' అన్నట్టుగా అధికారుల ప్రకటనలు వెలువడ్డాయి. ముంపునకు గురైన వారికి పునరావాస కేంద్రాలు, తాత్కాలిక ఉపశమన చర్యలు తీసుకున్నారు. దాంతో పాటు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని ఆఫీసర్లు ప్రకటించారు. ఇక పత్రికల్లో "నీట మునిగిన నగరం, 'వర్షం'గల్, వణికిన ఓరుగల్లు, రైల్వే స్టేషన్ కాదు, చెరువు, ఇది కుంట.. స్టేషన్‌లో పట్టాలు కనిపిస్తలేవు, నీటిలో నగరం మునక, మునిగిన సిటీ.." అంటూ పతాక శీర్షికల్లో వార్తలు వచ్చాయి. జనం సైతం ఆందోళన వ్యక్తం చేశారు. రెండ్రోజులు ముగియగానే, పరిస్థితులు షరామామూలుగా తయారయ్యాయి. ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్నట్లు ప్రజలు మళ్లీ తమ దుస్థితికి దీనంగా రోదించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి పదేండ్లు దాటుతోంది. అయినా స్వపరి'పాలన'లోనూ నగరం ఎందుకు సేఫ్ ప్లేస్‌గా ఉండటం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటేనే త్రినగరి.. హనుమకొండ-వరంగల్-కాజీపేట సురక్షితంగా ఉంటుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గకుండా జనం శ్రేయస్సే కర్తవ్యంగా ఆఫీసర్లు తమ విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాలని కోరుతున్నారు.

**- ముంపు ప్రాంతాలకు కారకులెవరు?**

ఓరుగల్లు నగరంలో ముంపు ప్రాంతాలకు కారకులెవరు? అనే ప్రశ్నకు సమాధానం ఎవరు చెప్పాలి.. నగరవ్యాప్తంగా విస్తరిస్తున్న క్రమంలో నిర్మాణాలకు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని కమర్షియల్ హంగులతో మహా

మిగతా 2వ పేజీలో..

# డాక్టర్ సాగంటి మంజులకు "పద్మ చక్ర అవార్డు"




**వేద న్యూస్, హనుమకొండ :**

హనుమకొండ గోపాలపురానికి చెందిన లెక్చరర్, సామాజిక వేత్త, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షురాలు, పెయింటింగ్ ఆర్టిస్ట్ ఐన డాక్టర్ సాగంటి మంజులకు తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, జి సి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ తెలుగు హాస్య నటులు మాజీ మంత్రి బాబు మోహన్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "పద్మ చక్ర-2025 అవార్డు" ని హైదరాబాద్ రవీంద్ర భారతి లో అందించారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా సంగీత, సాహిత్య, సామాజిక, విద్య, చిత్ర కళా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మంజులకు ఈ అవార్డు ని ఇవ్వడం సంస్థకు గర్వకారణం అని, తన వల్ల చాలా మంది చిన్నారులు చిత్ర కళలో రానిస్తున్నారని, తెలుగు సాహిత్యంలో తనదైన శైలిలో కవితలు రాసి చైతన్య పరుస్తూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేస్తూ, ఉపాధ్యాయ విద్య కళాశాలలో ఎందరో ఉపాధ్యాయులను తయారు చేస్తున్న మంజులకు అవార్డు ఇవ్వడం సంతోషమని ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస రాజు అభినందించారు. మంజుల మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల సంతోషిస్తూ, సమాజం పట్ల, కళల పట్ల నా బాధ్యత మరింత పెరిగిందని, మరెన్నో సేవా కార్యక్రమాలు చేసే దిశగా ప్రోత్సాహిస్తున్న సంస్థ బాద్యులకు, బాబు మోహన్ కి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# కలెక్టరేట్ లో యువకుడు ఆత్మహత్య యత్నం..!?

**వేద న్యూస్, పెద్దపల్లి :**



పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీసులో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో విషాద సంఘటన చోటు చేసుకుంది. కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన బండి సతీష్ అనే యువకుడు కలెక్టర్ ఎదుటే క్రిమి సహకార మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికంగా చూసిన వారు తెలిపిన వివరాలు ప్రకారం..సతీష్ తండ్రి బండి మధుమయ్య కిష్టంపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గత 25 సంవత్సరాలు గా స్వీపర్ పనిచేశారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం సమయంలో అతని విషపురుగు కుట్టింది. దీంతో ఆసుపత్రికి తరలించగా, మధువయ్య మృతి చెందాడు. పోస్టుమార్టం రిపోర్ట్లో కూడా విషపురుగు కాటు వల్లే మరణం సంభవించిందని వైద్యులు ధ్రువీకరించారు. కుటుంబ పెద్ద మృతి చెందడం చేత కుటుంబం దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయింది. కుటుంబానికి ఉద్యోగం, సొంత ఇల్లు కల్పించాలని సతీష్ ప్రజావాణికి హాజరై కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడానికి రావడం. తన సమస్య పరిష్కారం కాకపోవడం వల్ల ఆవేదనతో కలెక్టర్ ఎదుటే గడ్డి మందు తాగాడు అక్కడికి అక్కడికి కుప్పకూలి పడిపోయాడు. వెంటనే అధికారులు అప్రమత్తమై జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. సంఘటన వల్ల కలెక్టరేట్లో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

# ఇండియన్ పోర్ట్స్-2025 బిల్లును స్వాగతిస్తున్నా

## - ఎంపీ రవిచంద్ర

**వేద న్యూస్, డెస్క్:**

భారత నౌకాశ్రయాలకు సంబంధించి 1908 సంవత్సరం నాటి పాత బిల్లులో సవరణలు తీసుకువస్తూ పోర్ట్స్, షిప్పింగ్,వాటర్ వేస్ శాఖల మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రవేశపెట్టిన ఇండియన్ పోర్ట్స్ -2025 బిల్లును స్వాగతిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. ఈ కొత్త బిల్లు ఆధునికత వైపు తీసుకువెళ్లే దూరదృష్టితో కూడినదిగా భావిస్తున్నామన్నారు. ఇది తీర రాష్ట్రాలు వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే వీలు కల్పిస్తూ ఆర్థికాభివృద్ధి మరింత దోహదపడగలదని ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ బిల్లుతో కొత్త ఆవిష్కరణలతో పాటు పీపీపీ పద్ధతిలో మరిన్ని పెట్టుబడులు రావొచ్చని,వ్యాపారుల ఖర్చులు బాగా తగ్గడమే కాక లాభాలు గడించవచ్చున్నారు. ఈ కొత్త బిల్లు వల్ల పర్యావరణం కూడా రక్షించబడుతుందని,తీర ప్రాంతం లేనటువంటి తెలంగాణ రాష్ట్రానికి సరుకు రవాణా వేగవంతం కాగలదన్నారు. హైదరాబాద్-విశాఖపట్టణం, హైదరాబాద్ -ముంబాయి రైలు మార్గాల ద్వారా సరుకు రవాణా ఇంకా వేగవంతం కావడమే కాక, బాగా పెరుగుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు. అదేవిధంగా గోదావరి నదీ జలాల ద్వారా కూడా సరుకు రవాణాకు వీలవుతుందని, గౌడౌన్స్ నిర్మాణాలు, లాజిస్టిక్స్ తో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఎంపీ వద్దిరాజు అన్నారు. ఈ ప్రయోజనాల దృష్ట్యా తమ



పార్టీ బీఆర్ఎస్ ఇండియన్ పోర్ట్స్ బిల్లుకు మద్దతునిస్తుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# ప్రాణాలు కాపాడటం సంతృప్తినిచ్చింది

- యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కేసు ఛేదన సమయంలో..
- ప్రొబేషనరీ పీరియడ్‌లోనే ఆరుగురిని రక్షించిన పోలీస్ ఆఫీసర్
- వరంగల్ ట్రాఫిక్ తొలి మహిళా సారథి కోడూరి సుజాత
- అనతి కాలంలోనే ఇన్‌స్పెక్టర్ స్థాయికి ఎదిగిన ఆఫీసర్
- ప్రజలకు సేవ చేయడంలోనూ ముందున్న అధికారిణి
- 'వేద న్యూస్' కు ట్రాఫిక్ అధికారిణి ప్రత్యేక ఇంటర్వ్యూ





**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**



సింగరేణి ప్రాంతం నుంచి వచ్చిన వారు ప్రపంచంలో ఎక్కడైనా రాణిస్తారనే నానుడిని అక్షరాలా నిజం చేస్తున్నారు వరంగల్ ట్రాఫిక్ సీఐ కోడూరి సుజాత. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు కృషి చేస్తూ.. నిబద్ధత కలిగిన పోలీస్ ఆఫీసర్‌గా ఆమె చక్కటి పేరు సంపాదించుకున్నారు. ఖాకీగా తన విధులను శ్రద్ధతో, అంత:కరణ శుద్ధితో నిర్వర్తిస్తున్నారని చెప్పడానికి నిదర్శనం.. ప్రొబేషనరీ పీరియడ్‌లోనే ఆమె సుమారు 5 నుంచి ఆరుగురిని హ్యూమన్ ట్రాఫికింగ్ కేసు ఛేదన సమయంలో మహారాష్ట్రలోని చంద్రపూర్ పరిధిలో ఓ రైల్వే స్టేషన్‌లో రెస్క్యూ చేసి కాపాడటం. 2009 బ్యాచ్‌గా ఎస్ఐగా రిక్రూట్ అయిన ఆమె అనతి కాలంలోనే పోలీస్ శాఖలో తనకంటూ ఓ గుర్తింపు సంపాదించుకున్నారు. వరంగల్ ట్రాఫిక్ తొలి మహిళా సారథిగా(సీఐ)గా ఇటీవల ఆమె బాధ్యతలు స్వీకరించారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న ప్రస్తుత తరుణంలో పోలీస్ శాఖలో రాణిస్తున్న ఇన్‌స్పెక్టర్ సుజాత 'వేద న్యూస్' తెలుగు దినపత్రిక ప్రతినిధి వివేక్‌కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ విశేషాలు తెలుసుకుందాం.

**- ప్రతినిధి : మీ తల్లిదండ్రులు, బాల్యం గురించి చెప్పండి?**

సీఐ : నా తల్లిదండ్రులు పెద్దపల్లి జిల్లా గోదావరిఖినికి చెందిన సింగరేణి ఉద్యోగి కోడూరి రాగయ్య -సుగుణ. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న నా సోదరుడిని ఆదర్శంగా తీసుకుని ఖాకీ వృత్తిలోకి వచ్చా. సమాజ సేవలో నా వంతుగా సేవలందించాలనుకున్నా. అందులో భాగంగానే పోలీస్ అధికారిగా ప్రజలతో మమేకమై విధులు నిర్వహిస్తూ.. ముందుకు సాగుతున్నా.

**- ప్రతినిధి : మీరు ఏయే పీఎస్‌లలో పని చేశారు?**

సీఐ : ప్రొబేషనరీ పీరియడ్ మడికొండ పీఎస్‌లో పూర్తి చేశా. అనంతరం ఉమెన్ పీఎస్, ఇంతేజార్‌గంజ్, కాజీపేట స్టేషన్లలో వర్క్ చేశా. అనంతరం షీ టీంలోనూ పని చేశాను. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోనే తొలి పోస్టింగ్ సంపాదించాను. షీటీంలో పని చేస్తున్న క్రమంలో మహిళల రక్షణ విషయమై బాధ్యతగా వ్యవహరించాను. ప్రస్తుతం వరంగల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నాను. సదరు పోస్టు పొందిన తొలి మహిళా అధికారిణి నేనే కావడం పట్ల సంతోషిస్తున్నా.

**- ప్రతినిధి : ట్రాఫిక్ రూల్స్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేకంగా మీరు ఏం చేయబోతున్నారు?**

సీఐ : ట్రాఫిక్ విషయమై ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించేలా త్వరలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రచిస్తున్నా. ప్రస్తుతమున్న రోడ్ల మరింతగా వెడల్పు చేయడంతో పాటు ఫ్లైఓవర్ల నిర్మాణాల ద్వారా ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. భవనాలకు అనుమతులిచ్చే క్రమంలో అధికారులు పార్కింగ్ విషయమై సూచించాలి. పార్కింగ్ విషయమై బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ టైంలోనే గుర్తు చేసినట్టయితే ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందే నివారించే అవకాశాలుంటాయి. రోడ్డుపైకి వాహనాలను తీసుకొచ్చే క్రమంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఫాలో కావాలి. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.

**- ప్రతినిధి : మీకు ఖాకీ వృత్తిలో ఇప్పటివరకు సంతృప్తినిచ్చిన సంఘటనలున్నాయా?**

సీఐ : మడికొండ పీఎస్‌లో విధులు నిర్వహిస్తున్న క్రమంలోనే ప్రొబేషనరీ ఖాకీగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కేసు ఛేదనలో మహారాష్ట్రలోని చంద్రాపూర్‌కు వెళ్లాను. అక్కడ ఆ కేసు సాల్వ్ కాలేదని పోలీసులు వెనుదిరిగి వస్తున్న క్రమంలో.. నేను సమీపంలోని రైల్వే స్టేషన్‌లో 5 నుంచి ఆరుగురిని గుర్తించి వారి ప్రాణాలు కాపాడాను. వారిని రక్షించినందుకు నేను గర్విస్తున్నా. ఆ సంఘటన నాకు ఖాకీ వృత్తితో సంతృప్తినిచ్చిన ఇన్సిడెంట్.

**- ప్రతినిధి : ట్రాఫిక్ రూల్స్ ఉల్లం'ఘనుల'పై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?**

సీఐ : నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను రోడ్ల మీదకు తీసుకొచ్చిన క్రమంలో వాటిని డిటెయిన్ చేస్తున్నాం. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే వాహనదారుల లైసెన్సులను సస్పెండ్ చేస్తున్నాం. రూల్స్‌ను బ్రేక్ చేసిన వారిపై చర్యలు తీసుకోవడంతో పాటు కఠినంగా వ్యవహరిస్తున్నాం. ముఖ్యంగా స్కూల్ బస్సులు, వ్యానుల విషయంలో అత్యంత కఠినంగా ఉంటున్నాం. నిబంధనలు పాటించని వారిపై తగు చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఈ విషయంలో ఎట్టి పరిస్థితులలో ఎలాంటి ఒత్తిడికి తలొగ్గకుండా విధులు నిర్వహిస్తున్నాం. గ్రేటర్ వరంగల్ నగరవాసులు, ప్రజల సహకారంతోనే ఖాకీల విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించగలుగుతాం. జనం సహకరించాలి. వారి సహకారంతోనే సొసైటీ మరింత ముందుకు వెళ్తుంది.

---

## యూరియా వాడకాన్ని తగ్గించాలి

**వేద న్యూస్, నల్లబెల్లి :**

పంటల సాగులో అధిక యూరియా వాడకాన్ని నివారించి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి బన్న రజిత సూచించారు. ముచ్చింపుల తండా గ్రామపంచాయతీ ఆవరణలో ఏరువాక సాగుబడి రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నానో యూరియా, నానో డి.ఏ.పి. వినియోగం, భూసార పరీక్షలు, సేంద్రియ ఎరువుల వాడకం, పంట మార్పిడి వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే రైతు రిజిస్ట్రేషన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏఈఓ శివకుమార్, రైతులు జే.సాంబయ్య, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సన్నాలకు "బోనస్" ఉట్టి ముచ్చటేనా?

- వారంలోనే ఇస్తామన్నారు
- 3 నెలలు గడుస్తున్నా డబ్బులు రాలేదు
- తీవ్ర ఇబ్బందుల్లో రైతులు
- టీ ఆర్ ఆర్ ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కిషన్ రావు

**వేద న్యూస్, వరంగల్:**

కాంగ్రెస్ ప్రభుత్వం సన్న రకం వరి ధాన్యం పండించిన రైతాంగానికి బోనస్ ఇస్తామన్న ముచ్చట ఉట్టిదేనా? అని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన రిలీజ్ చేశారు. సన్నాల కు బోనస్ డబ్బులను వారంలోనే చెల్లిస్తామన్న సర్కార్.. మూడు నెలలు గడుస్తున్నా చెల్లించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. సర్కారు రైతుల పట్ల చిత్తశుద్ధితో వ్యవరించాలని కోరారు. రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. తమది రైతు ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. ఆచరణలో ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే ప్రజలు, రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని హెచ్చరించారు. ఆరుగాలం శ్రమించి పంట పండించే అన్నదాతకు ప్రభుత్వం అండగా నిలవాలని స్పష్టం చేశారు. రైతుకు లాభం చేకూర్చాలని ఆలోచన ప్రభుత్వానికి ఉంటే వెంటనే తగు చర్యలు చేపట్టాలని సూచించారు.

# ఓరుగల్లు భవిష్యత్ మీ చేతిలో..

భవనాలు వెలుస్తున్నపుడు యంత్రాంగం ఏం చేసింది? అనే ప్రశ్నలను సామాన్యులు ఆ'నాడు' సంధించినపుడు వ్యవస్థ పట్టింపుపైన ప్రశ్నార్థకమైన పరిస్థితులు నెలకొన్నాయి. పదేండ్ల స్వరాష్ట్ర పాలనలోనూ ఇదే తీరు స్పష్టంగా కనబడుతున్నట్టు ప్రజలు అభిప్రాయపడుతున్నారు. "మహా భవనాలే కరకట్టలై పల్లపు జీవితాలకు గండి కొడతాయి" అని ముంపు ప్రాంతవాసులు చెబుతున్నారు. చెరువులు, కుంటల సమీపాన ఇండ్లు వస్తే పరవాలేదు. కానీ, చెరువులు, కుంటలను ఆక్రమించడమే కాదు.. వాటిల్లో కృత్రిమంగా మట్టిని నింపి.. నిర్మాణాలు చేపడితే..ఏం జరుగుతుంది. ప్రకృతి ధర్మం ఏం చెబుతుంది? నీరు ఎక్కడ నిలుస్తుంది? వంటి విషయాలన్నీ అధికార యంత్రాంగానికి తెలియనిది కాదు. కానీ, ఎక్కడో లోపాలు అయితే సుస్పష్టంగా కనిపిస్తుంటేనే ఉన్నాయి. వాటిని సరిచేయాలి. తద్వారా మాత్రమే నగరం సురక్షితమైన ప్రదేశంగా ఉంటుంది. లేదంటే మళ్లీ రొటీన్‌గా వర్షాలు వస్తే.. ముంపు కథ మొదలవుతుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

**- హైడ్రా విస్తరణ రెండో రాజధానికి!?**

తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో 'బతుకమ్మకుంట' సం'రక్షణ'కు హైడ్రా ఆఫీసర్లు తీసుకున్న చర్యలు తేటతెల్లంగా కనిపిస్తున్నాయి. వాటర్ బాడీస్ రక్షణకు వారు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రెండో రాజధానిగా పిలవబడే ఓరుగల్లులో సైతం హైడ్రా ఏర్పాటుపైన సామాన్యులు డిమాండ్ చేస్తున్నారు. నగరం సురక్షితమైన ప్రాంతంగా వర్ధిల్లాలంటే ప్రణాళికా బద్ధమైన నగర నిర్మాణం, మౌలిక వసతలు రోడ్లు, డ్రైనేజీ., నీటి నిర్వహణ అత్యంత కీలకం. కాగా, వాటిపైన అంతగా శ్రద్ధ అయితే కనిపించడం లేదు. దక్షిణ భారతదేశానికి ఓ రకంగా సెంట్రల్ పాయింట్‌గా ఉండే కాజీపేట, వరంగల్ రైల్వే స్టేషన్‌లలోకి నీరు భారీగా వచ్చిన పరిస్థితి నెలకొంది. వరంగల్ స్టేషన్ అయితే నీట మునిగి పట్టాలు కనిపించని పరిస్థితి వచ్చింది. ఫలితంగా రైళ్లు సైతం రద్దయ్యాయి. కాజీపేట, వరంగల్ మాత్రమే కాదు..హనుమకొండ ట్రై సిటీస్‌లో నీటి కుంటలు, చెరువులకు సహజంగా నీరు వెళ్లకుండా అడ్డుగా కట్టడాలు రావడం వల్లే వరద రూపంలో నీరు ముంపు, ప్రజలకు ఇబ్బందికరంగా మారుతున్నట్టు స్పష్టమౌతున్నది. ఇది మారాలి.. పరిస్థితుల్లో గుణాత్మక మార్పు రావాలంటే.. హైడ్రా మాదిరి చట్టబద్ధమైన వ్యవస్థను జీడబ్ల్యూఎంసీ కమిషనర్ ఆధ్వర్యంలో ఉండాలని ప్రజలు కోరుతున్నారు.

**- ప్రజాసం'రక్షణే' కేంద్రంగా చర్యలు**

ముఖ్యంగా ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో ప్రజల శ్రేయస్సు కోసం అడుగులు బలంగా పడేందుకు, ప్రస్తుత మున్సిపల్ కమిషనర్.. బలమైన చర్యలు తీసుకోవాలని జనం కోరుతున్నారు. మహిళా అధికారి చాహత్ బాజ్‌పాయ్ పైన తమకు నమ్మకముందని అంటున్నారు. చెరువులు, కుంటల రక్షణ, అక్రమ నిర్మాణాలపై కార్యాచరణ, ప్రణాళికా బద్ధమైన అనుమతులు, క్షేత్రస్థాయిలో పరిశీలన.. వంటి కట్టుదిట్టమైన చర్యలు సమగ్ర ప్రణాళికలను కమిషనర్ రూపొందించుకోవాలని ప్రజల, నగరవాసులు విన్నవిస్తున్నారు. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా తమ విద్యుక్త ధర్మాన్ని అధికారులు నిర్వర్తించేలా ఉన్నతాధికారులకు, స్వయంగా మున్సిపల్ కమిషనర్ సైతం శ్రద్ధతో, అంత:కరణ శుద్ధితో దిశా నిర్దేశం చేయడమే కాకుండా ఆచరణలో ముందుకు సాగాలని అంటున్నారు. ప్రజల మనసులో కమిషనర్ స్థానం పొందడమే కాకుండా.. ఓరుగల్లు నగర చరిత్రలో నిజమైన ప్రజల అధికారిగా సువర్ణాక్షరాలతో పేరు లిఖించుకుంటారని వివరిస్తున్నారు. ఓరుగల్లు నగరం ప్రజలకు సురక్షిత ప్రాంతంగానే కాక..రెండో రాజధానిగా నిజంగా వర్ధిల్లుతుందని వెల్లడిస్తున్నారు. అలా కాకుండా క్షేత్రస్థాయిలో తూతూ మంత్రంగా ఉదాసీన చర్యలు తీసుకుంటే.. 'సేమ్ ఓల్డ్ స్టోరీ' రిపీటవుతుందని, రెండో రాజధానిగా ఓరుగల్లు కాగితాలకు పరిమితమై.. ముందుకు సాగుతుందని బాహాటంగానే పలువురు చెబుతున్నారు.

## అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏండ్లు జైలు శిక్ష

**వేద న్యూస్, కాజీపేట :**

మైనర్ బాలిక పై అత్యాచారం చేసిన నిందితుడికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 15 వేల రూపాయల జరిమానా విధిస్తూ ఒకటో అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి అపర్ణాదేవి సోమవారం తీర్పునిచ్చారని కాజీపేట సీఐ వై సుధాకర్ రెడ్డి తెలిపారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా, చిన్నగూడూరు మండలం, బయ్యారం చిన్న తండా కి చెందిన బాధితురాలు బతుకుదెరువు కోసం కాజీపేట డీజిల్ కాలనీ ప్రాంతంలో మొక్కజొన్న కంకులు కాల్చి అమ్ముచుండేదని, ఈమెకు నలుగురు ఆడపిల్లలు, ముగ్గురు అమ్మాయిలా పెళ్లి జరిగినదని, చిన్న కూతురు ఏడో తరగతి వరకు చదువుకొని ఇంటి వద్దనే ఉంటుందన్నారు. అప్పుడప్పుడు తల్లి వద్ద పనులు నిర్వహిస్తూ ఉండేదని, ఈ క్రమంలో పర్వతగిరి మండలం, అన్నారం తండా కు చెందిన నిందితుడు వాంకుడు చంద్రుడు 23 సంవత్సరాలు మైనర్ బాలికతో పరిచయం పెంచుకొని డిసెంబర్ 15, 2022 రాత్రి 11 గంటల 45 నిమిషాలకు ఫోన్ చేసి ఆమెను బయటికి తీసుకువెళ్లాడన్నారు. తన కూతురు కోసం తల్లి వెతకగా నిందితుడు ఆమెను రోడ్డుపై వదిలేసి వెళ్లాడని, ఈ విషయమై ఎవరికైనా చెబితే నీవు నాతో తీసుకున్న ఫోటోలు అందరికీ చూస్తానని ఆమెను భయపెపెట్టాడని, అదేవిధంగా పలుమార్లు ఆ మైనర్ బాలికను నిందితుడు బయటకు తీసుకెళ్లి అత్యాచారాన్ని పాల్పడినట్లు బాధితురాలు కాజీపేట పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. అప్పుడున్న సీఐ జి మహేందర్ రెడ్డి కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారన్నారు. ఇట్టి కేసులో ప్రస్తుత ఉన్న సీఐ వై సుధాకర్ రెడ్డి, కోర్టు కానిస్టేబుల్ ఏరుకొండ సుధాకర్, కోర్టు లెసన్ ఆఫీసర్ ఏఎస్ఐ పరమేశ్వరి సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారన్నారు. 15 మంది సాక్షులకు హోంగార్డ్ అనిల్ సమన్లు జారీ చేశారన్నారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి మల్లారెడ్డి వాదించారన్నారు. వాద, ప్రతివాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి ఈ కేసులో తీర్పునిచ్చారన్నారు.

## ప్రతాప్ కు రాష్ట్ర స్థాయిలో
# రెండు అవార్డులు

- ఫొటోగ్రాఫర్ మేరుగు ప్రతాప్ అరుదైన రికార్డు
- వరుసగా ఐదోసారి ఉత్తమ ఫొటోగ్రాఫర్ గా ఎంపిక



**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వరంగల్ కాశిబుగ్గకు చెందిన ఓ ప్రధాన పత్రిక సీనియర్ ఫొటోగ్రాఫర్ మేరుగు ప్రతాప్ ఫొటోగ్రఫీ రంగంలో మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. వరుసగా ఐదోసారి రాష్ట్రస్థాయి ఉత్తమ ఫొటోగ్రాఫర్ గా ఎంపికై రికార్డు సృష్టించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని గ్రీన్ ల్యాండ్స్ హెూటల్ లో ఈనెల 19న సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, సమాచార, పౌర సంబంధాల కమిషనర్ సీహెచ్ ప్రియాంక, మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రతాప్ అవార్డు అందుకోనున్నారు. ఈ మేరకు ఉత్తమ ఫొటోగ్రాఫర్ గా ఎంపికైన ప్రతాప్ ను జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు అభినందించారు.

# పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలి



**వేద న్యూస్, వరంగల్:**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డా సత్య శారద అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ డా సత్య శారద , అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని అన్నారు. బహుజన ఆత్మ గౌరవానికి ప్రతీక అయిన, ప్రజల కోసం పోరాడిన నేతగా పేరుగాంచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు ఈనాటి సమాజానికి మార్గదర్శకాలు కావాలని, ఆయన చూపిన ధైర్యం, తెగువ, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని , వారి ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. మన పూర్వీకుల జీవన పద్ధతుల్ని, కృషిని ప్రతిబింబించే ఈ వృత్తులను మరువకుండా, తదుపరి తరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, గౌడ సంఘ నాయకులు గట్టు రమేష్ గౌడ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ గౌడ్, రాందాస్ గౌడ్, బోనగాని యాదగిరి గౌడ్, చిర్ర రాజు గౌడ్, డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, గట్టు రమేష్ గౌడ్, కోలా రాజేష్ కుమార్ గౌడ్,అనంతల రమేష్ గౌడు, సుధాకర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి
# 92 ఫిర్యాదులు



**వేద న్యూస్,వరంగల్:**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 92 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 33, జిడబ్ల్యూఎంసీ 18, గృహ నిర్మాణ శాఖ 9, వైద్య ఆరోగ్య, విద్య శాఖకు 4 చొప్పున, ఇతర శాఖలకు సంబంధించినవి 24 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, రోడ్లు మరియు రవాణా, వైద్య ఆరోగ్య శాఖల జిల్లా అధికారులు శాఖల వారిగా అంతర్గత సమావేశాలు నిర్వహించుకొని పరిస్థితుల కనుగుణంగా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఏఓ అనురాధ, డిఎం హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిడబ్ల్యూఓ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, వివిధ శాఖల జిల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైమ్స్ డీసీపీ గా బాధ్యతలు చేపట్టిన గుణశేఖర్



**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీగా పనిచేస్తున్న గుణశేఖర్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు బదిలీపై సోమవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ నూతన డీసీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన డీసీపీని అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేసారు.



## పాపన్న గౌడ్ ఆశయాలను
# యువత ఆదర్శంగా తీసుకోవాలి

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 375 వ జయంతి వేడుకలను మండల గౌడ సంఘం నాయకులతోపాటు పలువురు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.అనంతరం మండల గౌడ సంఘం అధ్యక్షులు బొంగాని అశోక్ గౌడ్, మాట్లాడుతూ ఆనాటి పాలకుల అరాచకాలను అ ణిచి వేసేందుకు పుట్టిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, అని అన్నారు. ఆయన ఏ ఒక్క కులం కోసం కాకుండా అందరి కోసం పాటు పడ్డారన్నారు. అన్ని వర్గాల వారు రాజ్యాధికారంలో భాగ స్వామ్యం కావాలని, ప్రజాస్వామిక స్ఫూర్తితో పోరాడడం గొప్ప విషయమని కొనియాడారు. బహుజనలందరూ వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని రాబోయే ఎన్నికల్లో సైతం సత్తా చాటాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగుల సాంబయ్య గౌడ్, బాలగోని గోపాల్ గౌడ్,కొండా కనకయ్య గౌడ్, బుర్ర గోపాల్ గౌడ్,మెరుపుల గంగాధర్ గౌడ్, నల్లగొండ వేణుగోపాల్ గౌడ్ ,బండారి మహేందర్ గౌడ్, పులి లక్ష్మణ్ గౌడ్, మెరుపుల అంజయ్య గౌడ్,ఎల్లయ్య గౌడ్, గడ్డం రాజుగౌడ్, బొంగాని దుర్గయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బాలగోని ప్రశాంత్ గౌడ్, రాజు గౌడ్, రాహుల్ గౌడ్, బొజ్జ లచ్చయ్య, కన్నం సాగర్, పెగ్గర్ల శేఖర్, గంగిపల్లి ముని పాల్గొన్నారు.

## క్రైస్తవ మిషనరీ ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడాలి




**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

క్రైస్తవ మిషనరీ ఆస్తుల పరిరక్షణ కొరకు ప్రతి క్రైస్తవ నాయకులు పోరాడాలని పొల సమాజపు కార్యదర్శి మంద సురేందర్ బాబు అన్నారు. కరీమాబాద్ ఉర్సు లోని సెంటినరీ బాప్టిస్టు చర్చ్ లో హనుమకొండ పొల సమాజపు స్టాండింగ్ కమిటీ సమావేశం రెవరెండ్ జేజే థామస్ ప్రభాకర్ అధ్యక్షత జరిగింది. ఈ సమావేశంలో మంద సురేందర్ బాబు మాట్లాడుతూ త్వరలో హనుమకొండ పొల సమాజపు స్త్రీల కమిటీని కూడా ఎన్నుకోవాలని,క్రీస్తు ప్రేమను, సువార్తను మారుమూల ప్రాంతాలకు తీసుకువెళ్లి సమాజాన్ని ఉత్తేజపరచాలని అన్నారు. ప్రతి నెల కమిటీ సమావేశం, మరియు కాపరుల, క్రైస్తవ నాయకుల సమావేశం జరుగుతుందని, కాపారుల శ్రేయస్సు దృశ్య ఇన్సూరెన్స్ కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రెవరెండ్ కోట విజయ్ కుమార్ జాయింట్ సెక్రెటరీ పోలెపాక సుమన్ , కోశాధికారి రుద్రోజు జయప్రకాష్ సభ్యులు మంద సుమన్, డాక్టర్ దేవదాసు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ ముగ్గురికి జైలు శిక్ష

**వేద న్యూస్, కాజీపేట :**

వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ వరంగల్ ట్రాఫిక్ సూచనల మేరకు, కాజిపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాజీపేట ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ లో మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ ముగ్గురు వ్యక్తులను సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచగా, ముగ్గురు వ్యక్తులకి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్.ఫాతిమా చిన్నప్ప డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధించారన్నారు. జైలు శిక్ష పడిన వారిలో ముప్పిడి రమేష్, ఓర్సు స్వామి, ఆరెపల్లి రాజేష్ లకు రెండు రోజుల జైలు శిక్ష విధించగా వారిని హుజురాబాద్ సబ్ జైలుకు తరలించామని కాజీపేట ట్రాఫిక్ సిఐ పి.వెంకన్న తెలిపారు.

# నల్లబెల్లిలో ఘనంగా కృత్యమేళా




**వేద న్యూస్, నల్లబెల్లి :**

అట్టహాసంగా కృత్యమేళా నల్లబెల్లి మండలంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులచే కృత్యమేళా ను నిర్వహించారు. ఈ కృత్యమేళాకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేందుకు వీలుగా టిఎల్ఎం తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కృత్య మేళాకు నల్లబెల్లి మండల ఎంఈఓ అనురాధ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు బోధనలోని సామర్థ్యాలను అర్థవంతంగా వివరించేందుకు ఈ టిఎల్ఎం లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా టి.ఎల్.ఎమ్ లను ఉపయోగించి వారి నుండి ఆశించిన అభ్యసన సామర్థ్యాలను రాబట్టేందుకు ఇవి ఎంతగానో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఆయా పాఠశాలల నుంచి టి.ఎల్.ఎమ్ లను తయారుచేసి తీసుకొచ్చిన ఉపాధ్యాయులు వాటిని ఏ విధంగా ఉపయోగించాలో వివరిస్తూ ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుంచి వచ్చిన టిఎల్ఎం లలో పది బెస్ట్ టి.ఎల్.ఎమ్ లను ఎంపిక చేసి జిల్లా స్థాయి కృత్య మేళాకు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంఈఓ అనురాధ తెలిపారు. ఈ కృత్య మేళలో నల్లబెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసంత, మేడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఆయా పాఠశాలల నుంచి సబ్జెక్టుకు ఒకరు చొప్పున ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు సంక్రమించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి




- డిప్యూటీ డిఎంహెచ్వో కొమురయ్య

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

వర్షాలు పడి సీజనల్ వ్యాధులు సంక్రమిస్తున్న తరుణంలో రంగశాయిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపులో ఏర్పాటు చేశారు. శ్రీ సాయి నగర్ కాలనీలోనీ ప్రజలందరికీ బిపి, షుగర్ టెస్టులను చేశారు. అలాగే జ్వరం ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. వచ్చిన వారికి సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డిప్యూటీ డిఎంహెచ్వో కొమురయ్య వివరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్య, కాలనీ పెద్దలు మెంతుల వెంకటేశ్వర్లు, బొల్లోజు కృష్ణమూర్తి, బండారి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోగలం

**వేద న్యూస్, మడికొండ :**

కాజిపేట మండలం, మడికొండ పట్టణంలో అంబేద్కర్ విజ్ఞాన మందిరం ఎస్సీ కాలనీలో, డాన్ బో నవజీవన్ సోషల్ నెట్వర్క్ సహకారంతో, బహుజన్ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ఇన్చార్జి వస్కుల ప్రవీణ్ కుమాం (ట్యూషన్ సెంటర్ కోఆర్డినేటర్) ఆధ్వర్యంలో, నూతనంగా సాయంత్రకాల ట్యూషన్ ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా ఫాదర్ తామస్, మడికొండ పిఎస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు, ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం 5:30 నుండి 7:30 వరకు నర్సరీ నుండి పదవ తరగతి వరకు ఉచితంగా విద్య బోధించబడతాయని తెలిపారు. తల్లిదండ్రులు గ్రహించి పిల్లలను ప్రోత్సహించి పంపాలని తెలిపారు. పేద మధ్యతరగతి కుటుంబాలు విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, జాంబవ సంఘ కుల పెద్దలు, ఆయా పార్టీ నాయకులు మరియు టీచర్స్ విద్యార్థులు యువకులు పాల్గొన్నారు.

వేద న్యూస్

మంగళవారం ఆగస్టు 19, 2025

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**వేద న్యూస్, నల్లబెల్లి :**



నల్లబెల్లి మండలం కేంద్రంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మనందరి ప్రియతమ నాయకులు దొంతి మాధవ రెడ్డి ఆ దేవుని ఆశీస్సులతో ప్రజలందరి అభిమానాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఎమ్మెల్యే నాయకత్వంలో నర్సంపేట నియోజకవర్గం మరింత అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలోత్ రమేష్ నాయక్, మాలోత్ చరణ్ సింగ్, చార్ల శివారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు, మండల ఉపాధ్యక్షులు కొమరారెడ్డి, మండల కార్యదర్శి జెట్టి రామ్మూర్తి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఏడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య బొసింగ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుటుంబ రఘుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండి అశోక్, మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్, వేముల సంపత్ రెడ్డి, అజ్మీర తిరుపతి, వెంగల్ దాస్ రమేష్, సుమన్, జంగిల్ మోహన్, ఎరుకలి నరేష్, సంకోజు మధుసూదన చారి, పైడి, సిద్ధ సంతోష్, మందడి శ్రీనివాస్ రెడ్డి, మండల్ నాయకులు డ్యాగల కృష్ణ, తేజావత్ సమ్మయ్య, యాకయ్య, జనపతి రెడ్డి, భూక్య భాస్కర్, నాగరాజు, నరేష్, పోల్ దాసరి శ్రీనివాస్, బొల్ల రాము, శ్రీకాంత్, మాసంపల్లి ప్రభాకరు, కన్నెబోయిన సురేష్, గాజు బిక్షపతి, దండు కర్ణాకర్, నరేష్, సుధాకర్, హరీష్, కిషన్, లక్ష్మణ్, చోటు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి

## - తడగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో

**వేద న్యూస్,బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తడగొండ గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్, 375 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ బహుజనులు ఏకమై పోరాడితే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన విప్లవకారుడు సర్వాయి పాపన్న గౌడ్, అని ఆయన జయంతి వర్ధంతి లను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణం అని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిందం రమేష్ ,మాజీ ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్ , సంఘం అధ్యక్షులు నాగుల ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షులు నేరెళ్ల అనిల్ కుమార్ గౌడ్,ప్రధాన కార్యదర్శి ఉయ్యాల తిరుపతి గౌడ్, కోశాధికారి ఉయ్యాల బాలాజీ గౌడ్, కార్యదర్శి లక్ష్మీపతి గౌడ్, బందారి మహేందర్ గౌడ్,ఉయ్యాల పరిషరామ్ గౌడ్, బత్తిని మల్లయ్య గౌడ్, జాగిరి పరుశరామ్ గౌడ్, చింతల కోటి పరుశురామ్ గౌడ్, ఉయ్యాల శేఖర్ గౌడ్, చింతలకోటి (చిన్న) పరుశరామ్ గౌడ్ ,ఉయ్యాల బాలరాజు గౌడ్ ,వంగ తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్:**

శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి రంగశాయిపేటలో ఘనంగా ఉట్ల వేడుకలు నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగశాయిపేట మహంకాళి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. కురుమ కులస్థులు జినుక రమేష్, పెద్దల ఆధ్వర్యంలో డోలు వాయిద్యాలతో శ్రీ కృష్ణుని చిత్రపటంతో ఊరేగింపుగా మహంకాళి దేవాలయ ప్రాంగణంకు తరలివచ్చి ఉత్సవాల జరిగే ప్రదేశంలో పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. మైదానంలో సుమారు 30 ఫిట్ల ఎత్తైన స్తంభాన్ని ఏర్పాటు చేసి దానిపై ఉట్టిని అమర్చారు. ఈ ఉత్సవాలను తిలకించేందుకు వేలాది మంది ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ వేడుకల నిర్వహణ కమిటీ బాధ్యులు మండల సీతరాములు, జినుక రమేష్, చిగిరి పూర్ణచందర్, కార్పొరేటర్లు గుండు చందన పూర్ణచందర్, పోశాల పద్మ స్వామి గౌడ్, కురుమ, యాదవ కుల సంఘాల బాధ్యులు, మిల్స్ కాలనీ సిఐ, ఎస్సైలు పాల్గొని పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉట్టి కొట్టే పోటీల్లో ఆరు టీంలు పాల్గొన్నాయి. వీరిని డ్రా తీసి పోటీలు ప్రారంభించారు. ఈ పోటీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలెషన్ బహుమతులను నిర్వహణ కమిటీ ప్రకటించారు. ఈ పోటీలో ఎంతో ఉత్కంట భరితంగా కొనసాగాయి. ఈ పోటీలు ప్రథమ బహుమతి ఫైబర్ టీం, ద్వితీయ బహుమతి మురారి, తృతీయ బహుమతి గరుడ టీం జట్లు విజేతలుగా నిలిచారు. విజేతలకు కార్యక్రమానికి వచ్చిన అతిథుల చేతుల మీదుగా నగదు, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా శేంకిశి వెంకన్న, శేర్ల అనిల్ కుమార్ వ్యవహరించగా వ్యాఖ్యాతగా రాము వ్యవహరించారు.




# లారీని ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు..!

**పదకొండు మందికి గాయాలు**

**వేద న్యూస్, శాయంపేట:**




లారీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన సంఘటన కొత్తగట్టు సింగారం జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. శాయంపేట ఎస్సై జక్కుల పరమేష్ తెలిపిన సమాచారం మేరకు శాయంపేట మండలం కొత్తగట్టు సింగారం జాతీయ రహదారిపై ఎలాంటి పార్కింగ్ లైటు గాని సైడ్ మెడిటేషన్ ఏమి వేయకుండా లారీ రోడ్డు మీద ఆగి ఉంది. భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు హనుమకొండ నుండి కాలేశ్వరం వెళ్ళుతుండగా కొత్తగట్టు సింగారం జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీ వెనుక నుండి ముందు భాగం ఢీ కొట్టింది. ఈ ఘటనలో పదకొండు మందికి గాయాలయ్యాయి.ప్రమాద సమయంలో బస్సులో యాభై ఐదు మంది ప్రయాణికులు ఉన్నారు. గాయాలు అయిన వారిని ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


# పొంచిన ప్రమాదం

## - కనీస రక్షణ చర్యలు లేవు - కంచె లేకుండానే ట్రాన్స్ ఫార్మర్..

## - మండల కేంద్రంలోని ఓ ప్రధాన బ్యాంకు ఎదుట ఇదీ పరిస్థితి

**వేద న్యూస్, హుజురాబాద్ ప్రతినిధి:**



అది మండల కేంద్రం.. అందులో ప్రభుత్వ రంగ బ్యాంకు.. నిత్యం మండల పరిధిలోని ప్రజలు, బ్యాంకు కస్టమర్లు వచ్చే ప్రదేశం.. అటువంటి చోట కనీస రక్షణ చర్యలు లేకుండానే ట్రాన్స్ ఫార్మర్ ఉంది. ప్రస్తుత వానాకాలం సీజన్ లో భారీ వర్షాలు, వరద, ఉరుములు, మెరుపులు.. ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి. అయినా అదేమీ పట్టింపు లేకుండానే వ్యవహరిస్తున్నట్టు అక్కడ పరిస్థితి చూస్తేనే స్పష్టమవుతుంది. రోడ్డుకు పక్కనే జనసంచారం అధికంగా ఉండే ఈ ప్రాంతంలో కంచె లేని ట్రాన్స్ ఫార్మర్ కు వాహనాలు అదుపు తప్పి తగిలితే పెను ప్రమాదం సంభవించే అవకాశాలుంటాయి. అయినా తమకేమీ పట్టలేదన్నట్టుగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వీణవంక మండల కేంద్రంలోని ఓ ప్రభుత్వ రంగ (పీ ఎస్ యూ) బ్యాంకు ఎదుట ట్రాన్స్ ఫార్మర్.. కనీస రక్షణ చర్యలు లేకుండానే కొనసాగుతోంది. అటుగా వెళ్ళే ప్రజలకు, బ్యాంకు కస్టమర్లకు సదరు ప్రాంతంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ నుంచి ముప్పు పొంచి ఉన్నట్టేనని పలువురు హెచ్చరిస్తున్నారు. వెంటనే సంబంధిత శాఖ వారు స్పందించాలని, ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగితేనే స్పందించాలనే తీరు సరికాదని, ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటే అందరికీ మంచిదని సూచిస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ గ్రిల్స్ ఉండాలని, తద్వారా అందరికీ సురక్షితంగా ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.

# అట్టహాసంగా కృత్యమేళా

**వేద న్యూస్, నల్లబెల్లి :**



నల్లబెల్లి మండలంలో సోమవారం ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులచే కృత్యమేళాను నిర్వహించారు. ఈ కృత్య మేళాకు మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యా యులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించేందుకు వీలుగా టిఎల్ఎం తయా రుచేసి ప్రదర్శించడం జరిగింది. ఈ మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కృత్య మేళాకు నల్లబెల్లి మండల ఎంఈఓ అనురాధ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు బోధనలోని సామర్థ్యాలను అర్థవంతంగా వివరించేందుకు ఈ టిఎల్ఎం లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలకు అనుగుణంగా టి.ఎల్.ఎమ్ లను ఉపయోగించి వారి నుండి ఆశించిన అభ్యసన సామర్థ్యాలను రాబట్టేందుకు ఇవి ఎంతగానో ఉపయోగంగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో ఆయా పాఠశాలల నుంచి టి.ఎల్.ఎమ్ లను తయారుచేసి తీసుకొచ్చిన ఉపాధ్యాయులు వాటిని ఏ విధంగా ఉపయోగించాలో వివరిస్తూ ప్రదర్శించారు. మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల నుంచి వచ్చిన టిఎల్ఎం లలో పది బెస్ట్ టి.ఎల్.ఎమ్ లను ఎంపిక చేసి జిల్లా స్థాయి కృత్య మేళాకు పంపించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎంఈఓ అనురాధ తెలిపారు. ఈ కృత్య మేళలో నల్లబెల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసంత, మేడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఆయా పాఠశాలల నుంచి సబ్జెక్టుకు ఒకరు చొప్పున ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది, సిఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు కాపాడిన సీఐ సుజాత

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్:**

కుటుంబంలో తలెత్తిన కలహాలతో మనస్తాపం చెందిన ఓ వ్యక్తి, వరంగల్‌లోని చౌరస్తా కూడలిలో ఉన్న భారీ హోర్డింగ్‌ను ఎక్కి కిందకు దూకి ఆత్మహత్యాయత్నం చేసేందుకు ప్రయత్నించగా, అక్కడికి హుటాహుటిన చేరుకున్న వరంగల్ ట్రాఫిక్ సీఐ కె.సుజాత చాకచక్యంగా వ్యవహరించి అతడి ప్రాణాలు కాపాడారు. సమాచారం తెలుసుకున్న సీఐ సుజాత వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని హోర్డింగ్‌పై ఉన్న వ్యక్తితో దాదాపు గంటపాటు మాట్లాడి, నచ్చజెప్పి కిందికి దింపారు. సకాలంలో స్పందించి అతడి ప్రాణాలు నిలబెట్టడంతో స్థానికులు, ప్రజలు సీఐ సుజాతను అభినందించారు. పోలీసులు విచారించగా ఆ వ్యక్తి తన స్వస్థలం వాంఛనిగిరి అని, ప్రస్తుతం లేబర్ కాలనీలో నివసిస్తున్నట్లు చెప్పాడు. ఇంట్లో జరిగిన గొడవల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురై మద్యం సేవించి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు వివరించాడు. అక్కడ గుమిగూడిన ప్రజలు ఏం జరుగుతుందో చూస్తూ నిలబడ్డారే తప్ప అతడిని కాపాడటానికి ఎవరూ ముందుకు రాలేదని సీఐ సుజాత తెలిపారు. ఆటో డ్రైవర్లు, తన సిబ్బంది సహాయంతో అతడిని సురక్షితంగా కిందకు దించామని ఆమె చెప్పారు. అనంతరం ఆ వ్యక్తి కుటుంబసభ్యులకు సమాచారం అందించి, వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించినట్లు సీఐ పేర్కొన్నారు.



Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073